# కర్నూలు | నంద్యాల వార్త

17 ఫిబ్రవరి , 2025 సోమవారం పేజీలు 4


# అక్రమ మైనింగ్‌ను.. అరికట్టేదెప్పుడో..!?

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ మైనింగ్ కొనసాగుతుందని, అలాగే చాలా వరకు పర్మిషన్‌లేని లీజులు సంబంధిత మైనింగ్ అధికారుల చొరవతో కొనసాగుతున్నట్లు మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మండలంలోని జోలాపురం, పలుకూరు వంటి పలు గ్రామాల్లో మైనింగ్ అధికారుల సహాయ సహకారాలతో, సదరు అధికారులు మామ్ముళ్లకు పాల్పడి సహకరిసు _న్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవలే అక్రమ మైనింగ్‌లో భాగంగా ఒక లారీని సీజ్ చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే సదరు లారీ ఎవరిదనేది మైనింగ్ అధికారులు తెలపాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా పలుకూరు క్రాస్ రోడ్డు నుండి దేవనగర్, పలుకూరు గ్రామం వరకు ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన రోడ్డుకు ఇరువైపులా మైనింగ్ వ్యర్థాలను వేస్తున్నారు. అక్కడ హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికి కూడా ఏమి పట్టన్నట్లు అక్కడే వ్యర్థాలను వదిలేస్తున్నారు. దీని పై మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రోడ్డుకు 45మీటర్లు వరకు ఎలాంటి క్వారీలు, మైనింగ్ వ్యర్థాలు ఉండకూడదు. అలాంటిది రోడ్డుకు అనుకొని క్వారీలు కూడా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఇలాంటి ఎలాంటి అక్రమాలకు తావులేకుండా సంబంధిత అధికారులు వాటిని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



**మైనింగ్ ఏడీ రాజగోపాల్‌రెడ్డి వివరణ :** ఇదే విషయమై స్థానిక మైనింగ్ ఏడీ రాజగోపాల్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా సదరు లీజులను వెరిఫై చేసి లీజులులేని వాటిని అరికడతామని తెలిపారు.

# బర్డ్‌ఫ్లూ పై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం..!

## : బర్డ్‌ఫ్లూ సోకితే కనిపించే లక్షణాలు ఇవే..



**నంద్యాల, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త ప్రతినిధి**

ఎపిలో బర్డ్‌ఫ్లూతో లక్షల కోళ్లు చనిపోయి కలకలం సృష్టిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని రెండు మూడు జిల్లాల్లో కోళ్లకు వ్యాపించిన బర్డ్‌ఫ్లూ వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గిరిజన గురుకులాలలో మెనూలో చికెన్ నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు గురుకులాలు, ఇఎంఆర్ఎస్ స్కూళ్లకు చికెన్ నిలిపివేశారు. చికెన్ స్థానంలో ఏదైనా శాఖాహార కూరగాయలు, పండ్లు, స్వీట్లు అందించాలని సూచించారు. బర్డ్‌ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్లను సక్రమంగా పూడిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, పశుసంవర్ధకశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.

బర్డ్‌ఫ్లూ మనుషులకు సోకితే కనిపించే లక్షణాలు ఇవే: వైద్యులు:జ్వరం వచ్చి శరీర ఉష్ణోగత గణనీయంగా పెరుగుతుంది. తీవ్రమైన గొంతునొప్పి, పొడిదగ్గు రావచ్చు. తలనొప్పితో పాటు అలసట ఉంటుంది. శరీరమంతా నొప్పి, గందరగోళం, తీవ్ర అలసట అనిపించవచ్చు. శ్వాసతీసుకోవవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి అనిపించవచ్చు. కొంతమందికి మలబద్ధకం, వాంతులు,విరేచనాలు కనిపించవచ్చు. కళ్లు ఎర్రబడుట, నీరు కారడం వంటి లక్షణాలు రావచ్చునని వైద్యులు తెలియజేస్తున్నారు.

# అప్పుల..వ్యవసాయం..!

- అమ్మకాల తిప్పలు
- పంట పొలం పై ఉంటే వేల రూపాయలు
- చేతికొచ్చేది వంద రూపాయలు
- పప్పుశనగ, జొన్న రైతుల.. ఆందోళన

**ఆలూరు మండలంలోని రూరల్ ప్రాంతాలతోపాటు పంటలు పండించేందుకు అప్పులు చేస్తే ఓ ధర .. చేయకుంటే మరో ధర.. గత ఏడాది ఎంతో ఆశాజనకంగా ఉన్నా.. పప్పుశనగ, ఎర్రజొన్నల మద్దతు ధర మరియు కందులు ఈ ఏడాది ధర పూర్తిగా పడిపోయింది. రైతులు పండించిన ధాన్యం ధరలు రైతుకు నిరాశకు గురిచేస్తున్నాయి. దీంతో ఆరుగాలం కష్టించి పండించిన రైతులకు కన్నీటి కష్టాలు, అప్పుల తిప్పలు తప్పడంలేదు.**





**ఆలూరు రూరల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** నెల రోజుల క్రితం క్వింటా పప్పుశనగ ధర రూ.6200లు ఉండగా అలాగే క్వింటా కందులు రూ.8వేలు ఉండగా, ప్రస్తుతం క్వింటా పప్పుశనగ ధర రూ.5వేలు, కందులు రూ.6వేలు ఉండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అలాగే ఎర్ర జొన్నలు గత ఏడాది రూ.6500లు ఉండగా ఈసారి ఏకంగా రూ.3200లు ఉండడంతో కనీసం పెట్టుబడితోపాటు చేసిన ఫలితం కూడా దక్కకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే ఆలూరు మండలంలో వ్యాపారస్తులంతా సిండికేట్‌గా ఏర్పడి ఎవరి దగ్గరకు వెళ్లినా ఒకే రేటు ఉండేలా మాట్లాడుకొని రైతులను నట్టేట ముంచుతున్నారు. అయితే పప్పుశనగ విక్రయించిన రైతులకు వ్యాపారస్తులు వెంటనే డబ్బులు చెల్లిస్తే రూ.5వేలు అలా కాకుండా నెలకు అయితే రూ.5500లు చెల్లిస్తామని షరతులు పెడుతున్నారు. అలాగే ఎర్రజొన్నలు విక్రయించిన వెంటనే రైతులకు రూ.3100లు, నెలకు అయితే రూ.3400లు చెల్లిస్తామంటూ వ్యాపారస్తులు రైతులకు షరతులు విధిస్తున్నారు. దీంతో రైతులు చేసేదేమిలేక పంటల సాగు కోసం రుణాలకు వడ్డీ పెరిగిపోతుందన్న ఉద్దేశ్యంతో వ్యాపారస్తుల షరతులకు కట్టుబడి పంట ఉత్పత్తులు వి క్రయిస్తున్నారు. ఒక వైపు రైతులు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతుంటే మరోవైపు దళారుల మోసాలు షరా మాములే అన్నట్లుగా మారిపోయింది. దళారుల త్రాసులు, తూకపు రాళ్ల, కొనుగోళ్లల్లో ఒక రకంగాను, అమ్మకాల్లో మరో రకంగా ఉంటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే వ్యాపారులు కొనుగోలు చేసే సమయంలో బస్తాకు ఐదు కిలోలు ఎక్కువగా ఉండే విధంగా తూకపు రాళ్ల ఏర్పాటు చేసుకున్నారని అంతేకాకుండా తరుగు అంటూ మరో మూడు కిలోలు, గోనె సంచి తూకమంటూ అర్థ కేజి బరువును అదనంగా తీసుకుంటూ రైతులను నిలువెత్తున్న ముంచుతున్నారు. ఇంత జరుగుతున్నా తూనికాలు, కొలతల శాఖకు సంబంధించిన అధికారులు ఎలాంటి తనిఖీలు చేపట్టకపోవడం పై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైతేగాని ఇటు దళారులు మరియు వ్యాపాస్తుల మధ్య నలిగిపోతున్న రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల వద్దనే నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలని లేకపోతే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# కర్నూలు యువకుడి వైద్యానికి.. నారా లోకేష్ భరోసా..!



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కర్నూలు నగరం గడ్డ స్ట్రీట్‌కు చెందిన పి నవాస్ ఖాన్ గత కొంతకాలంగా కిడ్ని సమస్యతో బాధ పడుతున్నారు. వైద్యం కోసం హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిని సంప్రదించగా ఆతని కిడ్నీ పాడైపోయిందని వైదు ్యలు తెలిపారు. దీంతో ఆయన తండ్రి తన కిడ్నీ ఇవ్వడానికి సన్నద్ధమయ్యారు. అయితే ఈచికిత్సకు రూ.13 లక్షలు, చికిత్స అనంతరం ఆరు నెలల పాటు సూదులు, మందులు తదితర వాటికి మరో రూ.12 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అంత ఆర్థిక సో ్థమత లేని వారు 'ఎక్స్' (ట్విట్టర్)ద్వారా రాష్ట్ర విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున సాధ్యమైనంతవరకు సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం లోకేష్ కార్యాలయం నుండి నవాస్ ఖాన్‌కు కాల్ వచ్చింది రూ.3 లక్షల నుండి రూ.4 లక్షల లోపు ఆర్థికసహకారం ప్రభుత్వం అందిస్తుందని తమ వివరాలను పంపాలని కోరారు. దీంతో మంత్రి లోకేష్‌కు నవాస్ ఖాన్ కుటుంబం ఎక్స్‌లో కృతజ్ఞతలు తెలిపింది. కాగ వైద్యానికి ఇంకా ఆర్థిక అవసరం ఉందని దాతలు ముందుకు రావాలని నవాస్ ఖాన్ కుటుంబం కోరుతుంది. ఈరెండు నెంబర్లకు +91 9703162717, +91 7989054162 ఫోన్‌పే లేదా నేరుగా నెంబర్లకు కాల్‌చేసి సహాయం చేయగలరని వారు కోరారు.





# మైనార్టీ మహిళ చైర్మన్ పీఠంపై.. అవిశ్వాసానికి సిద్ధమేనా...!

## : ఆత్మకూరు మైనార్టీలలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న వైసిపి మైనార్టీ వర్గాలు



**ఆత్మకూరు,ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** గత నెల రోజుల నుంచి ఆత్మకూరు మున్సిపాలిటిలో వైసిపి పార్టీలో అంతర్గత రాజకీయాలు కొనసాగుతున్న నేపథ్యంలో 4 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం వైసిపి పార్టీ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న డాక్టర్ మారుఫ్ ఆసియా పీఠం దించాలని ప్రయత్నిస్తున్న కొందరి వైసిపి కౌన్సిలర్ల వైఖరి తీరుపై ఆదివారం ఆత్మకూరు పట్టణంలో మైనార్టీ వర్గాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు మైనార్టీ మహిళలను అవమాన కరంగా చైర్మన్ పీఠం దించాలని ప్రయత్నాలు చేస్తే రాబోయో రోజులో రాజకీయ భవిష్యత్ లేకుండా కలసికట్టుగా మైనార్టీలందరు రాజకీయాలు కొనసాగిస్తామంటున్నారు. ఇదిలా ఉంటే మున్సిపల్ చైర్మన్ తండ్రి 2009లో వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి దాదాపుగా 15ఏళ్లుగా వైసిపిలోనే కీలకమైన రాజకీయాలు కొనసాగించారు. కొందరు రాజకీయ స్వలాబాల కోసం మైనార్టీ నాయకుడిగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలో కీలక రాజకీయాలు కొనసాగించిన విషయం జీర్ణించు కోలేక చైర్మన్‌పై ఆవిశ్వాస తీర్మాణం పెట్టాలంటూ ఇక్కడా ఉన్న కొందరు కౌన్సిలర్లును రెచ్చగొట్టడం లోగుట్టు రాజకీయం చేయడం వంటివి కొనసాగుతు న్నాయి. వైసిపి పార్టీలో అసమతి వర్గాలు ఉంటూ ఆపార్టీలోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ చివరకు పార్టీ క్యాడర్‌ను కోల్పోతున్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ చైర్మన్ ఆవిశ్వాస తీర్మాణంపై ఇది వరకే శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డితో రహస్య సమావేశమై చర్చించుకోవడం జరిగింది. అయితే ఇది ఇంతటితో ఆగడం లేదు. చివరకు రాష్ట్ర ఆదిష్టానం మేరకు ఆవిశ్వాస తీర్మాణం పెడతారా లేక ఐదేళ్ల ఒప్పందంతో ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియాను కొనసాగిస్తారా అనే విషయం మరో రెండు రోజులో తెలనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పోరేషన్ కార్పోరేటరులు, కౌన్సిలర్లకు విడతల వారిగా ఓ ప్రత్యేక మైన సమావేశం రాష్ట్ర అధిష్టానం వైసిపి పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏదిఏమైనప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో అత్యధికంగా మైనార్టీ ఓటు బ్యాంకు ఉన్న ఆత్మకూరు మున్సిపాలిటిలో డాక్టర్‌చదువుతున్న మారుఫ్ ఆసియా చైర్మన్ పీఠంపై పట్టణ ప్రజలో, కౌన్సిలర్లలో ఉత్కంఠ నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కోసం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, ఆమె తండ్రి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కట్టుబడి ఉండడంతో పీఠం దించుతారా లేక మరో సంవత్సరం పాటు వీరికే పొడగింపు చేస్తారా అనే విషయం వేచిచూద్దాం.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యం..!

**- రూ.2.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నగరంలో ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం 5వ వార్డులో 2.42కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి నగర పాలక కమిషనర్‌తో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ముందుగా 50వ వార్డు కొత్తపేటలోని ముస్లీం శ్మాశానవాటికలో రూ.20 లక్షలతో వసతుల కల్పనకు, 2వ వార్డు హజీర కళాశాల నుండి వాసవి కళాశాల వరకు రూ.35 లక్షలతో మురుగు కాల్వ, 12వ వార్డు దబరా కాలనీలో కెవిఆర్ గార్డెన్స్ ప్రాంతాల్లో రూ.62.4లక్షలతో మురుగు కాల్వలు, 24వ వార్డు లక్ష్మీనగర్ నందు రూ.75 లక్షలతో మురుగుకాల్వ, 23వ వార్డు శ్రీరాంనగర్‌లో పాలు కాలనీలో రూ.50 లక్షలతో మురుగు కాల్వల నిర్మాణానికి మంత్రి, కమిషనర్ శంకుస్థాపనలు చేశారు. ఈసందర ్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 8 నెలల నుండి నగరంలో కార్పొరేటర్లు, ప్రజలు తెలిపిన సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులన్ని మూడు నెలల్లో పూర్తిచేస్తామని మున్సిపల్ శాఖనే కాకుండా ఇతర శాఖల సమస్యలు సైతం సాధ్యమైనంత త్వరగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు రూ.6.5 లక్షల కోట్లు పెట్టుబడులు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సాధించడం జరిగిందన్నారు. అందులో కర్నూలు జిల్లాకు సైతం అధిక సంఖ్యలో పెట్టుబడులు రావడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై 85 శాతం గుంతలను ఏకకాలంలో ఎన్డీయే ప్రభుత్వం పూర్చడం జరిగిందన్నారు. త్వరలో రెండవ విడత పనులు ప్రారంభం అవుతాయన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చాల చోట్ల మురుగు కాల్వలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పూడికతీత పనులు సైతం చేపట్టేందుకు పారిశుద్యసిబ్బందికి ఇబ్బందిగా ఉండడంతో మంత్రి ఆదేశాలమేరకు మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి అధికారులతో కలిసి పలు కాలనీల్లో పర్యటించి స్థానికులు తెలిపిన సమస్యలను విన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, అన్నెపోగు క్రాంతి కుమార్, జక్కుల రమణమ్మ, షేక్ అహమ్మద్, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, ప్రజారోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, నాగరాజు, డిఈఈలు క్రిష్ణలత, గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, ట్రైనీ ఏఈలు స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో మారుమ్రోగబోతున్న.. శివస్వాముల పాదయాత్ర..!

- అన్ని ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా అధికార యంత్రాంగం
- భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు
- శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తాదులు
- నల్లమల అటవీ మార్గంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లనున్న పాదయాత్రికులు





**ఆత్మకూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** దేశంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్ర శ్రీశైలం బ్రహ్మరాంభిక మల్లికార్జునస్వామిల ఆశీస్సుల కోసం మహాశివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా శ్రీశైలంలో జరగబోయో బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలో నలుమూలల నుంచి భక్తాదులు నల్లమల అడవి మార్గం నుంచి శివనామస్వరం మారు మ్రోగే విదంగా శివస్వాముల పాదయాత్ర ప్రారంభం కానుంది. ఈ నేపధ్యంలోనే శివస్వాములు భక్తాదులు ఎక్కడి నుంచి పాదయాత్ర కొనసాగిస్తారు నల్లమల అడవి మార్గంలో ఎన్ని కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్తారు. అనే విషయాలను మనం తెలుసుకుందాం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం నుంచి వాహనాల నుంచి వచ్చే భక్తులకు, శివస్వాములకు మరో శ్రీశైలంగా పేరు గాంచింది. ఈ గ్రామం నుంచి అడవి మార్గంలోని నాగులూటి చెంచు గూడెం, పెద్దనాగులూటి వీరభద్రాలయం, పెచ్చెర్వు, భీమనికొలను, హటకేశ్వరం నుంచి శ్రీశైలంకు పాదయాత్రగా చేరుకుంటారు. అడవి మార్గం గుండా భక్తులకు కావాల్సిన అన్నదాన శిభిరాలు, మెడికల్ క్యాంపులు, స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు అధికంగా భక్తులకు కల్పిస్తారు. ఎంతో ప్రాచినమైన నాగులూటి పెద్దవీరభద్రాలయం సమీపంలో మెట్ల మార్గం కుండా దాదాపు 3కి.మీటర్ల ప్రయాణం కొనసాగించాల్సి ఉంది. శివభక్తులు ఆత్మకూరు నుంచి కొందరు పాదయాత్రగా తమ ముడుపులు తీసుకోని బయలుదేరుతున్నారు. మరి కొందరు వాహనాల ద్వారా వెంకటాపురం గ్రామానికి చెందిన అక్కడి నుంచి కుటుంబ సభ్యులతో కలసి నల్లమల అటవీ మార్గం మీదుగా పాదయాత్రగా తరలి వెళ్తారు. ఈనెల 18 నుంచి శ్రీశైలం జరిగే



మహాశివరాత్రి బ్రహోత్సవాలకు శివనామస్వరంతో శివభక్తులు నల్లమల అటవీ మార్గం మీదుగా అధిక సంఖ్యలో తరలి వెళ్తారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా జిల్లా అధికార యంత్రాంగం ఇది వరకే ఏర్పాట్లకు కసరత్తు ప్రారంభించింది. మరో రెండు రోజులో శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు శివభక్తులు తరలి వెళ్లనున్నారు.

# నామినేటెడ్ పదవులపై.. ఏపి సర్కారు ఫోకస్..!

**నంద్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందుకు ఎపి సర్కారు సిద్ధమైంది. ప్రాథమిక వ్యవసాయ సొసైటీలు, వ్యవసాయ మార్కెట్‌కమిటీల పదవుల భర్తీ ప్రక్రియ ప్రభుత్వం త్వరలో చేపట్టనుంది. రాష్ట్ర స్థాయిలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లపదవులపై కసరత్తు చేయనుంది. దేవాలయాల పాలకమండలిపై ప్రభుత్వం దృష్టిసారించనుంది. ఇంద్రకీలాద్రి, సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, శ్రీకాళహస్తి పాలకమండళల్లు, జిల్లా నియోజకవర్గ స్థాయిలోపదవుల ఎంపికపై పేర్లు సిఫారసు చేయాలంటూ ప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీచేసింది. టిడిపి కేంద్ర కార్యాలయానికి ఇప్పటికే కొందరి జాబితా చేరింది. కూటమిలో టిడిపికి 80శాతం, జనసేన 15శాతం, బిజెపికి 5శాతం మేర పదవులు అందనున్నాయి. పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు కట్టబెట్టాలనే యోచనలో టిడిపిఉన్నట్లు సమాచారం.

# శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మంత్రాలయం ఎంఎల్ఏ

**మంత్రాలయం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీశైలం భ్రమరాంబికా,మల్లికార్జున స్వామివారిని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు.కుటుంబ సమేతంగా స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ముందుగా ఎంఎల్ఏకు ఆలయ సాంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అర్చకులు ఎంఎల్ఏకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.



# తల్లిదండ్రు సహకారంతోనే.. ఏదైనా సాధించవచ్చు





**హోళగుంద ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** తల్లిదండ్రుల సహకారంతోనే ఏదైనా సాధించవచ్చని హసేన్ భాష అన్నారు ఈ సందర్భంగా ఆదివారం ప్రభాతవార్తతో హసేన్ భాష మాట్లాడుతూ తమ తండ్రులు చదువుకుని స్థాయి నుంచి తన కు అండగా ఉన్నారనీ విద్యాభ్యాసం ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు హోళగుంద జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల లోనే విద్యాభ్యాసం చేశారన్నారు తర్వాత ఇంటర్ నుండి డిగ్రీ ఆదోనిలో అక్షర శ్రీ ఇంగ్లీష్ మీడియం జూనియర్ కళాశాల సాయి కళాశాల డిగ్రీ పూర్తి చే శా ం న్నా ం ు చదువుకునే రోజుల నుంచి క్రీడలతో పాటు సినిమా రంగంపై ఆసక్తి ఎక్కువ ఉండేది అన్నారు డిగ్రీ పూర్తయిన తర్వాత ఒక స్టోరీ రాలేనే నాలో ఆలోచన వచ్చింది మంచి సినిమాలు రాసి జనాల్లో తీసుకు రావాలని కోరిక పెరిగింది తన కుటుం బంతో చర్చించి హైదరాబాద్లోని సాఫ్ట్ మీడియా అకాడమీలో శిక్షణ పొందాన న్నారు కొంతకాలం శిక్షణ పొందిన తర్వాత పుష్పావతి రైటర్ నటరాజ్యం సహకారంతో పెద్ద సినిమాలకు కథలు సొంతంగా రాయడం జరిగిందన్నారు తెలుగు సినీనటి అసోసియేషన్ నుండి పరుచూరి గోపాలకృష్ణ చేతుల మీదుగా రైటర్ సర్టిఫికెట్ తీసుకోవడం నాకు ఎంతో సంతోషం కలిగించే విషయం అన్నారు కొంతమంది ప్రొడ్యూసర్లతో పరిచయం ఏర్పడి ఒక ఇండి పెండెంట్ ఫిలిం తీసుకొని రా అని చెప్పడంతో ఆ విషయాన్ని ఛాలెంజ్ గా తీసుకొని ఎస్.కె ఎంట ర్టైన్మెంట్ బ్యానర్ లో శి ద గార్డియస్ అనే ఇండి పెండెంట్ ఫిలిం కి దర్శకత్వం చేశానన్నారు నాతో పాటు నా టీం రాత్రి పగలు కష్టపడి సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నామన్నారు మార్చ్ లో ఈ సినిమా జనాలు ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామన్నారు ఈ సినిమా ప్రమోషన్ కొరకు శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవం వస్తున్నాదు గ్రామ పెద్దల సహకారంతో బ్యానర్ స్క్రీన్లు మా టీం సిద్ధేశ్వర స్వామి దర్శించుకున్నామన్నారు మారుమూల గ్రామంలో నుండి యువకులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హోళగుంద గ్రామ ప్రజలు చిన్న వయసులోనే హసేన్ భాష డైరెక్టర్ గా మరెన్నో పెద్ద పెద్ద సినిమాలు చేసి భవిష్యత్తులో అంచాలు అంచలుగా ఎదిగి తమ తల్లిదండ్రులతో పాటు హోళగుంద వాసిగా సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకోవాలని గ్రామ ప్రజలు స్నేహితులు కుటుంబ సభ్యులు దేవుణ్ణి కోరుకున్నారు

## రామళ్లకోట జడ్పీహైస్కూల్‌లో పూర్వపువిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 1977 నుంచి 1982వ సంవత్సరం చదువుకున్న పూర్వపువిద్యార్థులు ఒక్కటైన వైనం..**

**- తమకు చదువుచెప్పిన నాటి గురువులకు ఘనంగా సన్మానం..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**

మండలంలోని రామళ్లకోట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 1977 నుంచి 1982వ సంవత్సరం దాకా చదువుకున్న పూర్వపువిద్యార్థులు ఆదివారం ఒక్కటయ్యారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి ఉపాధ్యాయురాలైన సుశీలమ్మను పూర్వపువిద్యార్థులు ఆహ్వానించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమెకు వారు ఘనస్వాగతం పలికారు. నాడు ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వపువిద్యార్థులు కొందరు ఉద్యోగాలలో, మరికొందరు వ్యాపారరంగాలలో, మరికొందరు ఇతర రంగాలలో స్థిరపడ్డారు. అయితే వీరిలో దాదాపు 10 మంది దాకా చనిపోవడంతో కార్యక్రమానికి ముందుగా వీరి ఆత్మశాంతికి 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. తమకు చదువుచెప్పిన ఉపాధ్యాయురాలిని వారందరు కలిసి శాలువ, పూలమాల, మెమోంటోతో సన్మానించారు. ఆమె ఆశీర్వాదాలు పొందారు. చదువుకున్న సమయంలో చేసిన అల్లరు, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అందరు కలిసి సహంపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమ నిరా ్వహకులు శ్రీలక్ష్మీవిదా ్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అధినేత డి.సురేంద్రనాథ్‌రెడ్డి, వై.రాముడు(డిస్ట్రి ్క్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్), డి.చిన్నయ్య(స్కూల్ అసిస్టెంట్), దస్తగిరి(రైల్వే ఉద్యోగి), మియ్యాబాష(డిఆర్‌డిఏ ఉద్యోగి), జె.లలిత(అంగన్‌వాడీ రాష్ట్ర నాయకురాలు), రామస్వామి(మాజీ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఎస్ చెన్నంపల్లె గ్రామంలో ఆదివారం బోయ అంజి(39) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున ్నట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు. సీఐ రమేష్ బాబు తెలిపిన వివరాల మేరకు అంజి కుటంబ పోషణ భారమై, జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి భార్య బోయ మధుసుప్రియ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలియజేశారు.

## శ్రీశైలంలో.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం ఫిబ్రవరి16, ప్రభాతవార్త :**

శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు.

**శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈసారి శ్రీశైలంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మహాశివరాత్రి ఏర్పాట్లపై ఈవో శ్రీనివాసరావు అధ్యక్షతన సిబ్బంది, అర్చకులు, అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించిన క్రమంలో పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల సౌకర్యాలపై జిల్లా యంత్రాంగం సహకారంతో అన్ని కార్యక్రమాలు సమర్థవంతంగా జరగాలని ఈవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. శివరాత్రి పూజల సంస్క ృతులు, భక్తుల అవధి, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలు ప్రధానంగా చర్చించారు.

**అంతర్జాతీయస్థాయి ఏర్పాట్లు**

ఈవో శ్రీనివాసరావు సమీక్షలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు 19న ప్రారంభమయ్యే ముందు నుండే భక్తుల రాక మొదలవుతుందని చెప్పారు. అందువల్ల ఏర్పాట్లన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఫిబ్రవరి 26న శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే ప్రభోత్సవం, బ్రహ్మోత్సవ కళ్యాణం, రథోత్సవం, తెప్పోత్సవం వంటి కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**శివదీక్ష భక్తులకు ప్రత్యేక ప్రణాళికలు**

శివదీక్ష భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయడం, జ్యోతిర్ముడి సమర్పణకు ప్రత్యేక ప్రణాళికలు, భక్తుల సౌకర్యానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు వేచి ఉండే సమయంలో వారికి మంచినీరు, అల్పాహారం అందించాలని సూచించారు.

**పారిశుధ్యం, ట్రాఫిక్, పార్కింగ్ వంటివి కీలకమైన అంశాలు**

శివరాత్రి కోసం భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో, పారిశుధ్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, సూచిక బోర్డుల ఏర్పాట్లపై అధిక శ్రద్ధ పెట్టాలని ఈవో తెలిపారు. అదే విధంగా పాతాళగంగ వద్ద రక్షణ కంచెలు, మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు మరమ్మతులు చేయాలని సూచించారు.

## మానసిక ఆరోగ్యం సామాజిక బాధ్యత




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని కెవిఆర్ డిగ్రీ కళాశాల సైకాలజీ విభాగం అధ్వర్యంలో 21వ శతాబ్దంలో మానసిక సవాళ్లు మరియు పరిష్కారాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కడప జిల్లా విద్యాశాఖాధికారి డా.షంషుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగిస్తు సమాజంలో ఎదురయ్యే వివిద మానసిక సంఘర్షణలు వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అనే అంశంపై ప్రసంగించారు. మానసిక ఆరోగ్యం అనేది తప్పనిసరిగా ఒక సామాజిక బాధ్యతగా చూడాల్సిన అంశమని పేర్కొన్నారు. సైకాలజి విభాగం ఇంచార్జ్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో సైకాలజి శాస్త్ర అవశ్యకత గురించి వివరించారు. సైకాలజి విభాగం అధ్యాపకులు స్రవంతిరెడ్డి, శేషా ద్రి నాయుడులు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి దానిని మెరుగుపరుచుకోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అలాగే అంబికా శిశు కేంద్రం ప్రతినిధులు హాజరయి మానసిక వికలాంగులతో బాదపడుతున్న చిన్నారులు ఎదుర్కొంటున్న వాస్తవ జీవిత సవాళ్ళ గురించి వివరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, మాధవరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి వేడుకలు




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాయలసీమను రత్నాల సీమగా మార్చిన శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి ఉత్సవాన్ని కర్నూలు నగర తెలగ, కాపు, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక గౌరిగోపాల్ హాస్పిటల్ సమీపంలో గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి కార్పొరేటర్లు రమణమ్మ, సాంబశివరావులు రాయలవారి విగ్రహానికి గజమాల వేశారు. అనంతరం బలిజ సంఘం పెద్ద ఆర్జా రామకృష్ణ, పత్తి ఓబులయ్య, డాక్టర్ కులాయప్ప, బాస్కర్‌బాబు కేక్‌కట్‌చేశారు. ఈసందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రవికుమార్‌లు మాట్లాడుతూ తన పరిపాలన కాలంలో అనే చెరువులు, కాల్వలు తవి ్వంచి దక్షిణభారతదేశాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా అనేక దేవాలయాలను నిర్మించి సాహితి సమరాంగణ సార్వభౌమగా పేర్గాంచిన కృష్ణదేవరాయల వారి జన్మదినం ప్రతిసంవత ్సరం ఫిబ్రవరి 16న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు జిల్లా పోక్సో కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన అడ్వకేట్ శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈశ్వర్‌కుమార్, శైలేష్, స్వామిరెడ్డి, ఉలిందకొండ రమణ, రామిరెడ్డి, మోహన్, రామనాధ్, సహదేవుడు, ప్రభాకర్‌రెడ్డి, భూపతిరావు, ప్రకాష్ బాలరాజు, ప్రకాష్‌బాబు, రాజు, గురుశేఖర్, అపూరూప్, వెంకటేశ్వర్లు, ఆంజనేయ, భవాని, నాగప్రసాద్, రాఘవేంద్ర ప్రసాద్, వేణు, గిరి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం కోడుమూరు రోడ్డు అమిలియో అసుపత్రి ఎదురుగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ అదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ ఉశేన్‌బాష, ఏఎస్ఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి తాగి వాహనాలు నడిపుతున్న వారి వాహనాలు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీ అదేశాల మేరకు నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివలింగంపైన విభూది రేఖలు జీవాత్మ,పరమాత్మ,ఆత్మలకు గుర్తు



**క్రిష్ణగిరి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**

శివలింగంపైన విభూది రేఖలు జీవాత్మ, పరమాత్మ, ఆత్మలకు గుర్తు ఆత్మను ఆరాదిస్తే జీవుడు మోక్షం పొందుతాడని అందుకే విభూది రేఖకు ఎర్రని బొట్టు పెడతారని త్రైత సిద్దాంత ప్రబోధసమితి సభ్యులు నాగార్జున అన్నారు. ఆదివారం మండల పరిదిలోని ఆలంకొండ గ్రామంలో వారు పర్యటించారు. శివరాత్రి జాగరణ పట్ల వారికి వివరించారు. శివ రాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జానం సంపాదించటం అన్నారు. అందు కే శివరాత్రిని మోక్ష రాత్రి అంటారు. ప్రతి ఒక్కరు మోక్షం పొందుటకు శివరాత్రి రోజున జాగరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోదనాందసభ్యులు నాగేంద్ర, సుబ్బయ్య, శివకుమార్, వెంకటేశ్వర్లు, గిరి, సుంకన్న, లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించండి

**-వెల్దుర్తి జాతీయరహదారిలో వాహనాల తనిఖీ..**

**- రికార్డులు లేని వాహనాలకు జరిమాన.. : వెల్దుర్తి ఎస్సై అశోక్**



**వెల్దుర్తి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలని వెల్దుర్తి ఎస్సై అశోక్ అన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయరహదారిలో ఎస్సై అశోక్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమాన విధించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ఆర్‌సి, లైసెన్స్ కల్గి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపరాదన్నారు. ద్విచక్రవాహనాలలో ఇద్దరికి మించి, ఆటోలలో పరిమితికి మించి తీసుకెళ్లరాదన్నారు. అతివేగం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, పోలీస్‌కానిస్టేబుల్ రామక్రిష్ణ, హోంగార్డు షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొట్టిన కారు

**- ఇద్దరికి తీవ్రగాయాలు**



**రుద్రవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చందలూరు గ్రామసమీపంలో ఆదివారం బైకును కారు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా శనివారం పార్వేట పల్లకి నక్కలదినె ్న గ్రామం నుండి చందలూరు గ్రామానికి పార్వేట పల్లకీ చేరుకోవడంతో ఆదివారం గాజులవ్యాపార నిమిత్తం బైక్‌పై వెళ్తున్న గోవర్ధన్, చిన్నకులాయప్ప అనే వ్యక్తులను వెనుకభాగం నుండి కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. వారిని స్థానికులు ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## కుమారుని వైద్యం కోసం.. చిన్ననాటి స్నేహితుల సహాయం

**- భరోసానిస్తు అందరికి ...ఆదర్శంగా నిలుస్తున్న స్నేహితులు**



**కొత్తపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** చిన్ననాటి స్నేహితుడి కుమారుడు క్యాన్సర్ బారిన పడి ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్నాడని ఆర్థికసాయం అందించి స్నేహితునికి భరోసానిచ్చారు. కొత్తపల్లి మండలం పాతమాడుగుల గ్రామానికి చెందిన ఆశోక్ తన ఐదు సంవత ్సరాలు ఉన్న కుమారుడు రిషికేశ్ అరుదైన క్యాన్సర్ బారీన పడి వైద్యం అందించేందుకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు సత ్యం, రాము, సంపత్, భీష్మాచారి చికిత్స పొందుతున్న కర్నూలు విశ్వభారతి హాస్పిటల్‌కు చేరుకొని రూ.42,000 ఆర్థికసాయం అందించారు. రిషికేశ్‌కు పూర్తిగ వైద్యం అందెందుకు తమవంతు సాయం అందిస్తామని ఆ స్నేహితుడికి భరోసానిస్తు అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈకార్యక్రమంలో భిస్మాచారి, నంద్యాల నరహరి, సత్యం, డాక్టర్ రాము, సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురంలో ఈనెల 19న నవగ్రహాలు.. నాగపడిగల ప్రతిష్ట

**వెల్దుర్తి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామం లో ఈనెల 19న శివలీల ముద్దయ్యస్వామి శివాలయంలో నవగ్రహాల ప్రతిష్ట, నాగపడిగలను ప్రతిష్ట చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం నవగ్రహాలను, నాగపడిగలను గ్రామ పెద్దలు, భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం 3 రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. నవగ్రహాల కట్ట ఏర్పాటుతో పాటు విగ్రహాలను వెల్దుర్తికి చెందిన విలేఖరి వి.చిరంజీవి అందించారని తెలిపారు. నాగపడిగలను గొల్లపల్లి మద్దయ్య, బాలలక్ష్మీరమణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామస్తులు, భక్తులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# భక్తుల పాలిట ఇలవేల్పు...శ్రీరేణుకా యల్లమాంబ..!

**- నేడు శ్రీ రేణుక యల్లమ్మ తిరుణాల మహారథోత్సవం**





**కోసిగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

కోసిగిలో ఎంతో ప్రసిద్ధ గాంచిన శ్రీరేణుక ఎల్లమాంబ భక్తుల పాలిట ఇలవేల్పు అని చెప్పవచ్చు. ప్రతి ఏటా మాఘమాసం బహుళ పంచమి రోజు యల్లమాంబ రథోత్సవం జరుగును. ఇందులో భాగంగా ఈ నెల 17వ తేదీ సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా యల్లమ్మ అవ్వ తిరుణాల మహోత్సవం నిర్వహించబతుంది.. మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీ యల్లమాంబ మూలవిరాట్ స్థానిక దేవాలయ ఆవరణంలో వేలాది మంది భక్త జన సందోహం మద్యన కోలాహలంగా జరిగే ఈ రథోత్సవం పండుగ సోమవారం సాయంత్రం కన్నుల పండుగగా జరుగనుంది. కోసిగితో పాటు పక్కరాష్ట్రాలకు చెందిన భక్తుల నీరాజనాలు అందుకుంటున్న కోసిగి శ్రీ రేణుక యల్లమాంబకు స్థానికులు చెప్పుకొనే మూల కథ ఆసక్తికరంగా ఉంటుంది...

**చరిత్రను పరిశీలిస్తే ..:** కోసిగిలో కరువు కాటకాలు విజృంభించి భుక్తికి గడవని కాలంలో స్థానిక ఒక రైతు తన కుటుంబంతో కలసి కర్ణాటక రాష్ట్రం లోని నీరు సమృద్ధిగా లభించే ప్రాంతమైన నీరుమాన్వి గ్రామానికి వలస వెళ్లాడు. అక్కడే కూలి పని చేసుకుంటూ స్థానిక పొలాల సమీపంలోనే గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగించేవారు. కూలీ పనులు ముగించుకొని వారిచ్చిన దాన్యపు గింజలు సరుకులు, సరంజామాను ఓ పెద్ద గంపలో పెట్టుకొని కోసిగికి ఆ కుటుంబం తిరిగి వచ్చింది. వారు ఇచ్చిన సామానులను గంపలో నుండి బయటకు తీస్తుండగా శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహం కనిపించింది. ఇది పొరపాటున సామాగ్రిలో కలసి వచ్చిందని ఆ విగ్రహాన్ని పట్టించుకోకుండా ఇంట్లో ఓ మూలకు పెట్టారు. అయితే ఆ మహిమాన్వితురాలు అయిన యల్లమ్మ విగ్రహం అర్ధరాత్రి వేళల్లో గజ్జల సవ్వడి చేస్తూ గంటానాధం వినిపించేది. ఈ శబ్దం విని ఆ కుటుంబం భయాందోళన చెంది స్థానికంగా ఉన్న ఓ పెద్ద మనిషిని సంప్రదించి తమ ఇంట్లో జరిగే వింతల గురించి వివరించారు. దీంతో ఒక మంగళవారం రాత్రి ఆ పెద్దమనిషి ఆ రైతు ఇంట్లో నిద్రించారు. యధావిధిగా అర్ధరాత్రి దాటిన తరువాత గజ్జల సవ్వెడితో గంటా నాధం వినపడింది. వెంటనే ఆ పెద్దమనిషి మేల్కొని దైర్యంతో ఎవరు నీవు... ఎందుకు ఇలా ఇంట్లో వారిని కలవరపరుస్తున్నావు...ఏమి కావాలంటూ నిలదీశాడు. అదృశ్య రూపంలో ఉన్న ఆ దేవత బదిలిస్తూ నేను ఎల్లమాంబను, నాకు పూజలు చేస్తే మీకు మేలు కలిగి మీ గ్రామం సుభీక్షంగా వర్ధిల్లుతుందని, సుఖశాంతులు పొందేలా అభయమిస్తానని, తన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని చెప్పి అదృశ్యమైంది. దీంతో ఆ ఇంట్లో దేవత చెప్పిన ప్రకారం పూజలు చేసిన అనంతరం ఆ కుటుంబంకు ఉన్న కష్టానష్టాలు తొలగిపోయి ఆర్థికంగా స్థిరపడ్డారు. అప్పటి నుండి ఎల్లమ్మను గంప ఎల్లమ్మ, రేణుక ఎల్లమ్మ అనే పేర్లతో పిలువబడుతుంది. కాగా ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించి గుడి కట్టించాలనే ఉద్దేశ్యంతో గ్రామ పెద్దలను సంప్రదించి తమ పొలంలో ఒక చిన్న గుడి కట్టించి ఎల్లమ్మ తల్లిని ప్రతిష్ఠించాలని కోరడంతో అక్కడ గుడి వెలిసింది. ఈ దేవాలయానికి

అర్చకులుగా గౌడ్ వంశీకులే వ్యవహరిస్తారు.. సంవత్సరం కొకసారి గౌడ్ వంశీకులలో ఒక కుటుంబం అర్చకత్వాన్ని నిర్వహిస్తుంది..ముఖ్యంగా ఈ దేవత ప్రత్యేకత ఏమంటే వివిధ చర్మ రోగాలు మాయమవడానికి భక్తులు మొక్కుబడులుగా ఉప్పు, గుగ్గిళ్లను సమర్పించుకుంటారు. భక్తులు ఒక పంచలోహ విగ్రహంతో ఉన్న ఎల్లమాంబ విగ్రహంను సాంప్రదాయ బద్దంగా గంపలోనే ఉంచి ఉత్సవ సమయంలో గుడికి పౌర్ణమి నాడు రహస్యంగా తీసుకురావడం ఆనవాయితీగా మారింది. సాయంత్రం 5గంటలకు దేవి విగ్రహాన్ని రథంలో ఉంచి వేలాది మంది భక్తజన సందోహం అవ్వకు జేజేలు పలుకుతుండగా రథంను సుమారు వంద మీటర్లు వరకు లాగి యదాస్థానంలో ఉంచుతారు. అనాదిగా భక్తుల కోరికలు తీరుస్తున్న కోసిగి ఎల్లమాంబ జాతర సందర్భంగా కర్నూలు జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన వేలాది మంది భక్తులు తరలిరావడం జరుగుతుంది. అయితే ఎంతో ప్రసిద్ధి గాంచిన ఎల్లమాంబ జాతర ప్రతి సంవత్సరం ఆదరణ తగ్గి నెల రోజులు జరిగే ఉత్సవాలు కేవలం వారం రోజులుకే పరిమితమైపోయాయి. అయితే కళాకారులను సంతృప్తిపరిచేందుకు ఏర్పాటు చేస్తున్న నాటకాలు కూడా కనుచూపు మేరలో కానరావడంలేదు. ఈ ఉత్సవాలకు ముఖ్య అథితులుగా వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రమోహన్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

**యల్లమాంబ భక్తులకు సౌకర్యాలు:**

కోసిగిలో జరుగుతున్న శ్రీ రేణుకా యల్లమాంబ రథోత్సవానికి వస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అర్చకులు మూర్తి గౌడ్ కుటుంబసభ్యులు తెలిపారు. ముఖ్యంగా మంచినీటి సదుపాయం, యల్లమాంబ నైవేద్యానికి సంబందించిన ఉప్పు, గుగ్గిళ్లను అందుబాటులో ఉంచామన్నారు..ఇందు కోసం దేవాలయ ఆవరణంలో టెంకాయలు, ఉప్పును తదితర పూజా సామాగ్రిని సమకూర్చామన్నారు..

## కొలిమిగుండ్లలో పందుల బెడదను నివారించండి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంతోపాటు మండలంలోని పెట్నికోట, ఇటిక్యాల, బెలుం, కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో తీవ్రంగా మారిన పందుల బెడదను అధికారులు నివారించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మండల కేంద్రంలో విచ్చలవిడిగా తిరుగుతున్న పందులు ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తుండగా మరియు చిన్న పిల్లల పై దాడులు చేస్తున్నాయని వాపోతున్నారు. మరో వైపు గ్రామ పరిసరాల్లోని పంట పొలాలను కూడా నాశనం చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

## నేడు మస్తాన్ వలి స్వామి ఉరుసు

**దేవనకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన శ్రీ హజరత్ దివానే మస్తాన్ వలి స్వాముల ఉరుసు ఉత్సవాలు ఆదివారం గంధం కార్యక్రమంతో ప్రారంభమైనట్లు ముజావర్ రహిమాన్ సాహెబ్,గ్రామ పెద్దలు తెలిపారు. నేడు సోమవారం ఉరుసు, మంగళవారం జియారత్ కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. భక్తులు



పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి వారి ఉరుసు ఉత్సవాలను తిలకించి స్వామి వారి మహిమను తెలుసుకోవాలన్నారు. అలాగే ప్రతి గురువారం,అమవాస్య రోజు రాత్రి అన్నదాన కార్యక్రమం జరుగునని తెలియజేశారు.

## సామాజిన సేవలు అందించడంలో నంద్యాల వైద్యులు ముందుంటారు

**- డాక్టర్ రవికృష్ణ**

**నంద్యాల టెక్కె, 16 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** సామాజిక సేవలు అందించడంలో నంద్యాల వైద్యులు ఎల్లవేళలా ముందుంటారని రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని సాయి బాలాజీ నర్సింగ్‌హోం నిర్వాహకులు డాక్టర్ హరినాథ్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న నిర్వహణలో ఆస్పత్రి ఆవరణలో



బీపీ, షుగర్, గుండెజబ్బుల ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యశిబిరంను ప్రారంభించి మాట్లాడారు. బీపీ, షుగర్, గుండెజబ్బులను ముందుగానే గమనించి చికిత్స పొందడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చన్నారు. డాక్టర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం గత కొన్నేళ్లుగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. డాక్టర్ జహంగీర్ గుండెజబ్బుల జాగ్రత్తల గురించి వివరించారు. వైద్యశిబిరంలో ఉచితంగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు మధుసూదన్‌రెడ్డి, పనీల్‌కుమార్, గోపినందన్, రమణారెడ్డితో పాటు ఆస్పత్రి సిబ్బంది, ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**- ఏడీఏ మహ్మద్ ఖాద్రి**



**గోనెగండ్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు డివిజన్ లోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని 5673 రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యిందని.ఇంకా దాదాపు 9000మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకొంటేనే వారికి పిఎమ్ కిసాన్,అన్నదాత సుఖీభవ,పంట నష్టం,పంట భీమా వంటి పథకాలు అందుతాయని అన్నారు.ప్రతి రైతు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.రైతులు వారి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి,పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబుల్ లేదా ఫోన్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొవాలి ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత తెలిపారు.

## రచ్చుమర్రిలో రేపటినుండి దేవర ఉత్సవాలు ప్రారంభం



**మంత్రాలయం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో రేపటినుండి గ్రామదేవర ఉత స్వాలు ప్రారంభం కానున్నాయి.గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ బంగారమ్మ,శ్రీ దేవమ్మల దేవర ఉత స్వాలు రేపటినుండి మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు.ఐదు సంవత స్రాలకు ఒకసారి జరిగే ఈ దేవర ఉత స్వాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.ఈ ఉత స్వాలలో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు,కుంబాభిషేకాలు,నైవేద్యాలతో పూజలు నిర్వహిస్తారు.ఈ ఉత స్వాలలో పాల్గొనేందుకు అన్ని పార్టీల నాయకులు తమ ఏర్పాట్లను చేసుకున్నారు.ఈ మూడురోజుల పాటు జరిగే దేవర ఉత స్వాల్లో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా ఉండే ందుకు డిఎస్పి ఉపేంద్రబాబు,సిఐ రామాంజులు,ఎస్ఐలు శివాంజిల్,విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.ఇప్పటికే మంత్రాలయం పోలీసుల ఆధ్వర్యంలో దేవర ఉత స్వాలను విజయవంతం చేసేందుకు పలుమార్లు గ్రామంలో అవగాహన సమావేశాలు నిర్వహించారు.

## కొలిమిగుండ్లలో వేగంగా డ్రైనేజీ నిర్మాణ పనులు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శాంతినగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ అన్వర్ హుస్సేన్ వెల్లడించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ గూలీ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రూ.20లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు ఏఈ అన్వర్ హుస్సేన్ తెలిపారు.



## తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శిగా చంద్రశేఖర్..





**కోసిగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(బిపిఈఎఫ్) జాతీయ కార్యదర్శిగా కర్నూలు జిల్లా కోసిగి పోస్టాఫీస్‌లో విధులు నిర్వర్తిస్తున్న డి.చంద్రశేఖర్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఉత్తరప్రదేశ్ లోని మధుర నగరంలో జరిగిన అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం 26వ మహాసభలో రెండు రోజులుగా జరుగుతున్న కేంద్ర తపాల ఉద్యోగుల మహాసభలలో ఏపిలోని కర్నూలు జిల్లా కోసిగి పోస్టాఫీసుకు చెందిన చంద్రశేఖర్‌ను జాతీయ కార్యదర్శిగా ఎంపిక చేసారు..మధుర నగరంలో జరిగిన ఈ జాతీయ మహాసభలకు సంబందించి జాతీయ, రాష్ట్ర తపాల ప్రతినిధులు బిపిఇఎఫ్ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్ సింగ్, ప్రభారి సింగ్, ఆల్ ఇండియ జనరల్ సెక్రటరి కలియ రామస్వామి, ముఖ్య అతిధులుగా పాల్గొని జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు..ఇందులో భాగంగా తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా చంద్రశేఖర్ ఎను నుకోవడం జరిగింది..చంద్రశేఖర్ జాతీయ కార్యదర్శిగా ఎంపిక పట్ల పలు తపాల సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి..జాతీయ స్థాయి తపాల ఉద్యోగుల మహాసభల సందర్భంగా కోసిగిలోని పోస్టాఫీసులో విధులు నిర్వహిస్తున్న డి. చంద్రశేఖర్‌ను జాతీయ నాయకుల సమక్షంలో ఎన్నుకోవడంతో కర్నూలు జిల్లాలోని మారుమూల ప్రాంతమైన కోసిగి పేరును జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లిన ఘనత చంద్రశేఖర్‌కు దక్కిందని పలువురుజాతీయ, రాష్ట్ర నాయకులు తెలిపారు.. ముఖ్యంగాఊ గత కొన్ని సంవత్సరాలుగా కోసిగి పోస్టాఫీస్‌లో గ్రామీణ తపాల ఉద్యోగి(జిడియస్)గా పనిచేస్తున్నచంద్రశేఖర్ తమ సంఘానికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో ఉండే తపాల ఉద్యోగులు, నాయకులు కలసి కేంద్ర సంఘానికి సిఫారస్ చేసి మద్దతుపలకడంతో జాతీయ కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు తపాల ఉద్యోగుల సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శక్తి వంచన లేకుండా పరిష్కారానికి కృషి చేస్తానని, జిడియస్ సమస్యలు కోసం ఎంతదాకైనా పోరాడుతానన్నారు.. తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఆర్‌టిసి బస్సులో పోలీసులను తలపించే విదంగా కండక్టర్ సేవలు

**: దొంగలకు పోలీసులాగ కండక్టర్ యూనిఫామ్ సర్వీసు**

**: 35 సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఆర్‌టిసిలో సేవలు**

**: శ్రీశైలం - కర్నూలు వెళ్లే డిపో -1 బస్సులో కండక్టర్ వెంకటేశ్వర్లు**

**ఆత్మకూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:**



శ్రీశైలం మహపుణ్యక్షేత్రానికి ఆత్మకూరు డిపో నుంచి ఇతర జిల్లాల నుంచి బస్సులు అధికంగా ఇక్కడా నిల్వాల్సి ఉంటుంది. ప్రయాణికులకు టిఫిన్ చేసే సమయంలో ప్రయాణికులు కాస్తా స్వచ్ఛమైన గాలి పీల్చుకుంటారు. ఆర్‌టిసి బస్సులో దొంగలకు బెడద పుట్టించే విదంగాపోలీసు లాగ తన యూనిఫామ్ సర్వీసును విధి నిర్వహణలో దాదాపు 35 సంవత్సరాలకు పైగా కండక్టర్‌గా సేవలు అందిస్తున్నారు. వెంకటేశ్వర్లుపై ప్రత్యేక కథనం.. పేదరికలో ఉండి కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ రీతిగా ఆర్‌టిసి డిపోలో కండక్టర్‌గా ఉద్యోగం సంపాదించుకొని ప్రయాణికులను బస్సులో తమ గమ్యస్థానాలకు చేర్చే విదంగా సేవలు అందించి మరోవైపు పోలీసులకు తలపించే విదంగా యూనిఫామ్ డ్రస్‌కోడ్‌తో దొంగలకే బెడద పుట్టించే విదంగా తమ విది నిర్వహణలకు సలాం అంటూ ఆత్మకూరు పట్టణంలో ప్రశంసలు కురిపించారు. అచ్చం పోలీసులగానే ఉంటూ కండక్టర్ యూనిపామ్ ప్రతి ఒక్కరికి ఇలాగే దస్తులు ఉంటాయని చెప్పారు. కర్నూలు డిపో -1 నుంచి శ్రీశైలం వెళ్తూన్న క్రమంలో ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రభాతవార్తతో ప్రత్యేకించి కొన్ని విషయాలు మాట్లాడారు.. నల్లమల ఘాట్ రోడ్డులో శ్రీశైలం పుణ్యక్షేత్రం వెళ్లి వచ్చే క్రమంలో ఒక్కప్పుడు దొంగల బెడద అధికంగా ఉండేదని గుర్తు చేశారు. ప్రయాణికులకు అన్ని విదాలుగా సేవలు అందించి ఆర్‌టిసి బస్సులో జరిగే నేరాలను అరికట్టే విదంగా తమ విధి నిర్వహణ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఈసారి అందించిన యూనిఫామ్ సర్వీసు చూసి ప్రతి ఒక్కరు అచ్చం పోలీసులుగా కండక్టర్లు ఉండడం ఇదే మొదటిసారని ఆత్మకూరు ప్రజలు ఆచార్యపడ్డారు. ఈసార్ సేవలను చూసి పట్టణానికి చెందిన దొడ్డ పాలడైరి యాజమాని శేషపాణి, కండక్టర్ వెంకటేశ్వర్లుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి ఆర్‌టిసి డిపోలలో కండక్టర్లకు ఇలాగే యూనిపామ్ ఉపయోగిస్తే బస్సులో జరిగే అక్రమ రవాణాలు, నేరాలు దొంగతనాలు అరికట్టే విదంగా కండక్టర్లు కీలకంగా వ్యవహరిస్తారని చెప్పవచ్చు.

## బెల్ట్‌షాప్ నిర్వాహకుడి పై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామంలో గంగమ్మ గుడి వద్ద బహిరంగ ప్రదేశంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్‌చేసినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు ఆదివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నల్లబోతుల వెంకటశివ అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుకుని అతని వద్ద నుండి 16 బెంగుళూరు మాల్ట్ విస్కీ క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతడి పై కేసు నమోదుచేసినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సీపీఎం సీనియర్ నాయకుడు నారాయణస్వామి డిమాండ్**

**హాలహర్వి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త;**

సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు నారాయణస్వామి, మండల నాయకుడు కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండలకేంద్రమైన హాలహర్విలో వారు విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## మందుబాబులను హడలెత్తిస్తున్న ఆలూరు ఎస్ఐ

**- బహిరంగ ప్రదేశాల్లో మరియు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారుల పై ప్రత్యేక దృష్టి**

**- సాయంత్రం 6 గంటలైతే చాలు ప్రధాన రహదారుల్లో తనిఖీలు చేవడుతున్న ఎస్ఐ**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆలూరు పట్టణంలో గత మూడు నెలల నుండి ఎస్ఐ దిలీప్ కుమార్ వాహనాల తనిఖీ చేపడుతూ మందుబాబులను హడలెత్తిస్తున్నారు. సాయంత్రం 6గంటలైతే చాలు ఎస్ఐ దిలీప్ కుమార్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని దీంతో మీ కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి వస్తుందని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొదటిసారి పట్టుబడిన వారికి జరిమానా విధించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించివేశారు. మరోసారి ఇలాగే పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి లైసెన్స్‌ను రద్దుచేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. మొత్తానికి ఆలూరులో 6గంటలైతేనే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించాలన్నా, మద్యం సేవించి వాహనాలు నడపలాన్నా ఎస్ఐ చేపడుతున్న తనిఖీలతో బెంబెలెత్తిపోతున్నారు. ఎస్ఐ చేపడుతున్న తనిఖీల పట్ల మందుబాబుల కుటుంబ సభ్యులతోపాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించేవిధంగా కేంద్ర ప్రభుత్వస్థాయిలో మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేవిధంగా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి బీసీలకు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని గవర్నర్ బండారు దత్తాత్రేయను, మం త్రి నారాయణను బీసీ సంక్షేమ సంఘ నాయకులు కోరారు. ఆదివారం నెల్లూరు జిల్లాలోని వైవిఆర్‌స్కూల్ నందు నెల్లూరు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, కార్యదర్శి తులసిరాం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే నూతన విగ్రహాలను ఆవిష్కరించేందుకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి నారాయణ, వై నాగేశ్వర్‌రావు యాదవ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆదిశేషులు, రాష్ట్ర నాయకులు రాజు, నెల్లూరు జిల్లా నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొని చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించేవిధంగా కేంద్ర ప్రభుత్వస్థాయిలో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయను కోరారు. స్పందించిన గవర్నర్, మంత్రి బీసీల సమస్యలను ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు.

## చిలకలూరు చేరుకున్న పార్వేట పల్లకీ

**- చందలూరు ఉత్సవమూర్తులకు ఘనంగా పూజలు**

**రుద్రవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** శ్రీఅహోబిల లక్ష్మీనారసింహస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులు కొలువుతీరిన పార్వేట పల్లకీ ఆదివారం రాత్రి చిలకలూరు గ్రామం చేరుకుంది. మండలంలోని చందలూరు గ్రామంలో ఆదివారం ముస్తాబు చేసిన అయా తెలపులపై భక్తులకు దర్శనమిచ్చిన జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాద వరదస్వాములు. అనంతరం భక్తులు పూజారులచే విశేషపూజలు చేశారు. ఉత్సవమూర్తులను గోవిందనామస్మరణతో భక్తులు కన్నులార దర్శించుకున్నారు. ఘనంగా పూజలు అందుకున్న ఉత్సవమూర్తుల పల్లకీ రాత్రికి చిలకలూరు గ్రామం చేరుకుంది. ఉత్సవమూర్తులు కొలువుదీరిన పార్వేట పల్లకీ చిలకలూరు గ్రామ సమీపంలోకి రావడంతో గ్రామ సర్పంచ్, రెవిన్యూ సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్థులు అంగరంగవైభవంగా మేళతాళాలతో పల్లకీకి ఎదురేగి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోకి ఆహ్వానించారు. పార్వేట పల్లకీ గ్రామంలోకి చేరుకోగానే గ్రామంలో ప్రతిఇంటా బంధువుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది.ఈఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



# సీనియర్ అసిస్టెంట్‌పై.. చర్యలకు రంగంసిద్ధం

- విఆర్ఓ,ఆర్ఐ అవినీతి చేశారంటూ అరోపణలు
- రూ.కోట్ల కొల్లగొట్టినట్లు కలెక్టర్‌కు ఎంఎల్ఏ ఫిర్యాదు
- విచారణాధికారిగా సబ్‌కలెక్టర్ నియామకం
- త్వరలోనే సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలు




**మంత్రాలయం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** మంత్రాలయం తహశిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాంరెడ్డిపై ప్రభుత్వం చర్యలకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈయన చేసిన అవినీతిపై స్వయానా ఓఎంఎల్ఏ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారంటే ఎంతమొత్తంలో అవినీతికి పాల్పడ్డారో తెలిసిపోతుంది. ఈయనపై ఫిర్యాదు స్వీకరించిన కలెక్టర్ ఈ అధికారిపై వెంటనే విచారణచేసి నివేదిక ఇవ్వాలని సబ్‌కలెక్టర్‌ను ఆదేశించారు. విచారణాధికారిగా సబ్‌కలెక్టర్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వివరాల మేరకు సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాంరెడ్డి 2020 సంవత్సరంలో ఆదోనిలోని మండగిరి విఆర్ఓగా, ఇంఛార్జ ఆర్‌గా విధులు నిర్వహిస్తూ అప్పటి అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాసి జగనన్న కాలనీలో జరిగిన సుమారు రూ.15 కోట్ల అవినీతిలో ఈయన కూడా తనవాటాగా రూ.కోట్ల నొక్కేసినట్లు ఆదోని ఎంఎల్ఏ పార్థసారధి జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషాకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అధ్యక్షతన ఈయన చేసిన అవినీతిపై విచారణ కొనసాగుతోంది. ఈ విచారణ కూడా ఒకొలిక్కి వచ్చినట్లు తెలిసింది. త్వరలోనే ఈ అధికారిపై ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఈ విషయంపై సీనియర్ అసిస్టెంట్ జయరాంరెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా ఆదోని ఎంఎల్ఏ ఫిర్యాదు మేరకు నాపైకలెక్టర్ విచారణకు ఆదేశించిన సంగతి వాస్తవమే అన్నారు.

# అంగరంగ వైభవంగా.. కాశీవిశ్వేశ్వరుడికి పూజలు

- కిక్కిరిసిన శివాశ్రమం..వందల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



**ఎమ్మిగనూరు క్రైం,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ వెంకటసాయి దేవాలయం నందు వెలసిన శ్రీవెంకటసాయి శివాశ్రమంలో శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను గురుస్వామి భవాని శంకర్ అధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివ భక్తులు శివాలయంలో కాశీవిశ్వేశ్వరుడి నామ్మస్మరణతో ధాన్యం చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీవిశ్వేశ్వరుడికి ముందుగా భక్తులతో పాలు, నెయ్యి, గంధం,పెరుగు, తేనే, జలాభిషేకం చేసి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అక్షింతలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి పాటలతో దాదాపు రెండు గంటల పాటు శివ భక్తులు,మహిళలు పూజలు నిర్వహించారు. దాదాపు వందల సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు రావడంతో శివాశ్రమం కిక్కిరిసిపోయింది. శివ భక్తుల కుటుంబ సభ్యులు, సతిమణులతో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి భవాని శంకర్ శివ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసి అక్షింతలతో ఆశీర్వదించారు. వందల సంఖ్యలో స్వామి వారిని దర్శించుకునేందుక వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా 26వ తేదిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం కూడ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బ్రాహ్మకొట్కూరులో ఆగని.. ఆత్మకూరు బస్సులు ఎస్సైకి ఫిర్యాదు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మకొట్కూరు నుండి నిత్యం విద్యార్థులు కర్నూలుకు ఇటు నందికొట్కూరుకు కళాశాలలకు, పాఠశాలలకు వెళుతారని అయితే విద్యార్థులను ఎక్కించుకునేందుకు ఆత్మకూరు డిపోకు చెందిన బస్సులు ఆపడంలేదని ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు సాయికుమార్ యాదవ్ ఎస్సై తిరుపాల్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు వందలాది మంది విద్యార్థులు చదవుకునేందుకు వెళుతారని అయితే ఆత్మకూరు డిపో బస్సులు ఖాళీగా పోతున్న వారు ఆపక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేవలం నందికొట్కూరు బస్సులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో సకాలంలో కళాశాలలకు వెళ్ళలేక గైర్హాజరు అవుతన్నారని దీనిపై వెంటనే సంభంధిత అధికారులతో చర్చించి విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందిని తొలగించేందుకు కృషసి చేయాలని ఎస్సైని కోరారు,

# ఎల్లమ్మ తిరుణాళ్లకు.. పటిష్ట బందోబస్తు..!

- తేరు మైదానంను పరిశీలించిన సిఐ మంజునాథ్..



**కోసిగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** కోసిగి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి తిరునాళ్లకు పటిష్ట బందోబస్తును ఏర్పాట్లు చేసినట్లు సిఐ మంజునాథ్ తెలిపారు..సోమవారం జరుగుతున్న రథోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి కోసిగి ఎస్ఐ చంద్రమోహన్‌తో కలసి సిఐ తేరు మైదానంను పరిశీలించారు..దేవాలయం సమీపంలో ఒక పోలీసు అవుట్ పోస్టునుఏర్పాటు చేసి అక్కడి నుండి మాటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు.. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఇందులో భాగంగా 150 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందనా న్నరు.. అదే విధంగా దొంగతనాలు అరికట్టేందుకు కోసిగి గ్రామం మొత్తం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు,డ్రోన్ కెమెరాతో పర్యవేక్షిస్తున్నట్లు, దొంగలను గుర్తించేందుకు 30 మంది ప్రత్యేక క్రైమ్ టీమ్‌ను దింపినట్లు తెలిపారు.. ఇక ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండఆదోని వైపు వచ్చే వాహనాలను మార్కెట్ యార్డు, రైల్వే స్టేషన్ వద్ద, హాల్వీ, ఉరుకుంద వైపు నుంచి వచ్చే వాహనాలు ఉరుకుంద ద్వారం వద్ద,ఎమ్మిగనూరు వైపు నుంచి వచ్చే వాహనాలను రాయల్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో పార్కింగ్ చేసినట్లు తెలిపారు..జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా ప్రజలు కూడా సహకరించాలని కోరారు..

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ



**నంద్యాల, పిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి** ఈ నెల 17వ తేదిన సోమవారము నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్ హాలుల్లో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదికయ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారిగణియా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు అమె చెప్పారు. ప్రజా సమస్యల పరిస్కారానికి ప్రజల నుంచి అర్జిలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టిం కార్యక్రమానికి ఈ నెల 17వ తేది ఉదయం 9.30గంటలకు జిల్లా అదికారులందరూహాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రములోనే కాకుండా డివిజన్ ,నియోజక వర్గం, మండల కేంద్రాల్లో కూడా ఈప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టరు చెప్పారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన బిజెపి నాయకులు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్‌ను నంద్యాలలోని బిజేపి కార్యాలయంలో శనివారం బిజేపి సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చల్లా దామోదర్‌రెడ్డి, స్తానిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా వారు నందికొట్కూరులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల ఆస్పత్రిగా మార్చాలని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పంధించినట్లుగా బిజేపి నాయకులు తెలిపారు.

# షాధిఖాన అభివద్ధికి నూతన కమిటీ కృషిచేయాలి- ఎమ్మెల్యే



**పత్తికొండ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పట్టణంలోని షాధిఖాన నూతన కమిటీ ఆదివారం జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పేద ముస్లీం మైనార్టీలకు షాధిఖానా ఉపయోగపడాలని అందరిని కలుపుకొని షాధిఖాన అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. సోషల్ వర్కర్ జి.ఇబ్రహీం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రధానంగా పత్తికొండ పట్టణంలో చేతివృత్తులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటు జీవించే ముస్లీంలకు సొంత ఇళ్ళు లేవని ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, పాతపేట ఉర్దూ పాఠశాలలో 7వ తరగతి వరకు ఉర్దూ మీడియం ఉన్నందున వలన 8వ తరగతి చేరడానికి ఇక్కడ ఉర్దూ హైస్కూల్ లేనందున పిల్లలు డ్రాపౌట్ అవుతున్నారని కావున ఒక తెలుగు టీచర్ నియమించాలని, చేతివృత్తుల వారికి ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్స్ మంజూరు చేస్తే ప్రభుత్వం నుండి ఋణాలు పొందే అవకాశం ఉంటుందని కావున మా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారించాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పంధించారు.

## వైకుంఠం కుటుంబానికి సంతాపం తెలిపిన సురేందర్ రెడ్డి



**హోళగుంద ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామం లో మాజీ సర్పంచ్ వైకుంఠ గత కొంతకాలం కిందట మరణించడంతో వైకుంఠం కుటుంబానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠం కుటుంబానికి పరామర్శించి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి అశోక్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి లింగప్ప చంద్రశేఖర్ రవి శేషి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన.. మాల మల్లేశ్వర స్వామి



**హోళగుంద ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి ఆదివారం సందర్భంగా భక్తులకు కిటకిటలాడిందని జయ మల్లప్ప స్వామి మల్లికార్జున స్వామి లు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మళమల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వర్చన బండారు ఆకు పూజ తదితర విశేష పూజలు చేశారన్నారు మాళమల్లేశ్వర స్వామి దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు చిన్నారులు కుంకుమ బండారు అంటిస్తూ గిరి పైకెక్కారు దేవరగట్టు గిరిపై శివ స్వాములు ఇరుముడి కట్టుకొని దేవరగట్టు నుంచి శ్రీశైలం మల్లికార్జున స్వామికి పాదయాత్రగా బయలుదేరారు వచ్చిన భక్తులకు దేవరగట్టు ఆలయ కమిటీ తరఫున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## గుంతలు పడ్డ ఐరన్ బండ, ఎన్నెకండ్ల రహదారి

**గోనెగండ్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్‌బండ,ఎన్నెకండ్లకు వెళ్లే రహదారి గుంతలు పడి రాళ్లు తెలి ఆధ్వానంగా మారిపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట ద్విచక్రవాహన దారులు, ఆటోలు గుంతలలో పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇదే రహదారి వెంట గోనెగండ్ల నుంచి ఐరన్‌బండ,ఎన్నెకండ్ల గ్రామాలకు బస్సులు, ఆటోలు వెలుతుంటాయి కావున గుంతలు పడిన రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. రహదారిని బాగుచేయాలని పలు మార్లు అధికారులు,నాయకుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. రహదారి మొత్తం గుంతపడి పోవడంతో ద్విచక్ర వాహనాలను, ఆటోల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని దీనికి తోడు ఈ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు గోనెగండ్లకు రావాల్సి ఉండటంతో సైకిళ్ల,ద్విచక్రవాహనలు ఆటోలలో వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## గొర్విమానుపల్లెలో కార్డన్ సెర్చ్

- సీఐ రమేష్ బాబు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని గొరి వ్యామానుపల్లె గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సీఐ తెలియజేశారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఎలాంటి పత్రాలులేని పది ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామన్నామని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలను సమావేశపరిచి గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఏఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.



## సంపన్నుల బడ్జెట్ కాదు.. సామాన్యుల బడ్జెట్‌కావాలి

- వామపక్షాల డిమాండ్



**నంద్యాల, ఫిభ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి** కేంద్ర ఆర్థికమంత్రి ఈనెల1న ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసంలా ఉందని సామాన్యుల సంక్షేమాన్ని మరచి వారిపై భారాలు వేయడమే పనిగా పేదల నడ్డి విరుస్తున్న బడ్జెట్‌కు కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వామపాక్ష పార్టీల ఆధ్వర్యంలో పంపుతామని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వెల్లడించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు ఎ.నాగరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకర్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ, కె.మహమ్మద్‌గౌస్, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రామరాజు,డివైఎఫ్ పట్టణ కార్యదర్శి శివలతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లానరసింహులు అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.నాగరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకర్ మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ రంగాలకు కేటాయింపులు పెంచాలని, మునిసిపల్ పట్టణంలో ఉపాధిహామీపథకం ప్రారంభించాలని కోరారు. దళిత, గిరిజన సంక్షేమానికి కేటాయింపులు పెంచాలన్నారు. జిడిపిలో ఆరోగ్యానికి మూడు శాతం, విద్యారంగానికి ఆరుశాతం కేటాయింపులు పెంచి ఆహారభద్రత చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేటు రంగానికి బదలాయించటాన్ని ఆపాలన్నారు. బీమారంగంలో వందశాతం ఎఫ్డిఐలను ఉపసంహరించాలన్నారు. రాష్ట్రాలకు నిధులు బదిలీని పెంచాలని, కేంద్రం రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను సర్‌చార్జీలను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న నంద్యాల పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఆర్జీల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.




## కుటుంబ సభ్యుడిని కోల్పోయాం

- ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిప్రియ



**చాగలమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** చాగలమర్రి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంసి.అమీరుద్దీన్ మృతితో తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. అమీర్ మరణవార్త తెలుసుకున్న భూమాఅఖిలప్రియ చాగలమర్రిలోని మెయిన్‌బజారులోని నివాసానికి ఆదివారం చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ధైర్యంచెప్పి ఓదార్చారు. మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిటిసి 4 శెట్టి నాగరాజు, జల్సా గౌస్, గఫార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.